నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

సోమవారం 18 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 18, 2023

NALGONDA

పేజీలు : 8
PAGES




యాదగిరిగుట్టలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారికి అర్చకులతో కలిసి హారతి ఇస్తున్న మహిళలు

# ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం

యాదగిరిగుట్టలో 30 రోజులు ప్రత్యేక పూజలు

గోదాదేవికి ఆరాధన..

పాశురాల పఠనం

స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. వేద మంత్రాలు పఠిస్తూ అర్చకులు తిరుప్పావై పూజలు నిర్వహించారు. గోదాదేవి రచించిన మొదటి పాశురాలను పఠించారు. ధనుర్మాస విశిష్టత, పాశురాల పరమావధి ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు. ఆదివారం, ధనుర్మాసం మొదటి రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మాఢవీధులు, క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి.

8లో..

– యాదగిరిగుట్ట, డిసెంబర్17



చౌటుప్పల్‌లో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి తదితరులు

# నిరంతరం జనం మధ్యే ఉంటా

ప్రజా సమస్యలపై తగ్గేదేలేదు

నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేలా కృషి

బీఆర్‌ఎస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం

బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

8లో..



# నల్లగొండ కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ బదిలీ

జిల్లాలో నాలుగున్నర నెలలపాటు విధులు

సజావుగా ఎన్నికల నిర్వహణ

నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్17 (నమస్తే తెలంగాణ) : నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్(2012)ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని పలువురు సీనియర్ ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ఆదివారం సాయంత్రం ఆదేశాలు

మిగతా 2లో...



# సాగుకు వరం.. గిరి వికాసం

గిరిజన భూములకు ఉచితంగా నీటి వసతి కల్పన



సంస్థాన్ నారాయణపురం మండలంలోని సీత్యాతండాలో గిరి వికాసం పథకం కింద వేసిన బోరు

పొలాలకు బోర్లు, విద్యుత్, పంపుసెట్ల సదుపాయం

ఉపాధి హామీ కింద భూమి అభివృద్ధి పనులు

పండ్ల మొక్కల సరఫరా.. సాగులో మెళకువలు

యాదాద్రి జిల్లాలో కొత్తగా 877 ఎకరాల్లో 153 బ్లాక్‌ల గుర్తింపు

రూ. 1.90 కోట్లు కేటాయించిన ప్రభుత్వం

మధ్య పేజీల్లో..

గిరిజన రైతుల సాగునీటి కష్టాలు తీర్చడానికి ప్రభుత్వం గిరి వికాస పథకాన్ని తీసుకొచ్చింది. మెట్ట పంటలు సాగు చేసుకుంటూ జీవితాలు గడుపుతున్న గిరిజనుల భూముల్లో ఉచితంగా బోరు వేసి కరెంట్, పైప్‌లైన్ సదుపాయం కల్పించడం దీని ఉద్దేశం. ఒకేచోట ఇద్దరుముగ్గురు రైతులకు ఐదెకరాలకు మించి భూమి ఉంటే దీనికి అర్హులు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటికే అనేక బ్లాక్‌ల్లో సాగునీటి వసతి కల్పించి సాగులోకి తీసుకొచ్చారు. ఈ పథకం ద్వారా జిల్లాలో కొత్తగా 877 ఎకరాల్లో 153 బ్లాక్‌లను గుర్తించారు. దీని కోసం రూ. 1.90 కోట్లు కేటాయించారు. ఈ పథకం కింద మెట్ట భూముల్లో ఉపాధి హామీ పథకం ద్వారా బండరాళ్లను తొలగించే పనులు చేపడుతున్నారు. పండ్ల మొక్కలను సరఫరా చేస్తున్నారు. సాగులో మెళకువలు అందిస్తున్నారు

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ)





# ఈ ఏడాది జీరో వేసెక్టమీ

కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కు ముందుకురాని పురుషులు

సూర్యాపేట జిల్లాలో ఒక్కటి కూడా నమోదు కాలేదు

జిల్లా వ్యాప్తంగా ఆరేండ్లలో ట్యూబెక్టమీ 26,361.. వేసెక్టమీ 46

98 శాతం మహిళలు.. 0.5 శాతంలోపు పురుషులు

మగవారిలో అపోహలే కారణం

కుటుంబ నియంత్రణ కోసం పురుషులు చేయించుకునే వేసెక్టమీ ఆపరేషన్లకు ఆదరణ కరువైంది. సూర్యాపేట జిల్లాలో ఈ సంవత్సరం ఒక్క వేసెక్టమీ కూడా నమోదు కాలేదు. గత ఆరేండ్లలో జిల్లా వ్యాప్తంగా ట్యూబెక్టమీలు 26,361, వేసెక్టమీలు 46 జరిగాయి. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో 98 శాతం మంది మహిళలు ముందుంటుండగా 0.5 శాతంలోపు మాత్రమే పురుషులు ఉంటున్నారని తెలుస్తున్నది. పలు అపోహలతోనే మగవారు వేసెక్టమీకి వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. దీనిపై వైద్యశాఖ విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం కనపడుతున్నది.

2లో..

– సూర్యాపేట, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ)